


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

మంగళవారం 13 మే 2025 పేజీలు 8


# అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

## - ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అధ్యక్షతన ఇందిరమ్మ ఇండ్ల పై సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు, ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎలాంటి అవకతవకలకు చోటు ఇవ్వకుండా అర్హులకు ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా చూడాలని మంత్రి పేర్కొన్నారు, నిజమైన పేద ప్రజలకు లబ్ధి చేకూరాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు, పేద ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దిగ్విజయంగా అమలు చేస్తుందన్నారు, అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చే విధంగా కృషి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు, ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో పారదర్శకత పాటిస్తామని అర్హులకు పక్కా ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు, ఎవరు అపోహలు చెందాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి ప్రభుత్వమని ఎమ్మెల్యే అన్నారు, ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, నాయకులు శ్రీనివాస్ గౌడ్, ఆనంద్ కుమార్, అశోక్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, యాట నరసింహ, మోతిలాల్ నాయక్, వెంకటేశ్వర్లు గౌడ్, సంజీవ్ యాదవ్, పుస్తకాల రాహుల్, కుడుముల చంద్రకాంత్ రెడ్డి, రేష్మ బేగం, రమ కాంత్ రెడ్డి, వివిధ మండలాల నాయకులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, ప్రజలు తదితరులు ఉన్నారు.



# పాలిసెట్‌కు సర్వం సిద్ధం

## - నేడే తెలంగాణ రాష్ట్ర పాలిసెట్ ప్రవేశ పరీక్ష
## - జిల్లాలో పరీక్షకు హాజరుకానున్న 3381 మంది విద్యార్థులు




**మహబూబ్‌నగర్ టౌన్ మేజర్ న్యూస్:** పాలిటెక్నిక్ (డిప్లొమా) కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే టీజీ పాలిసెట్ 2025 ప్రవేశ పరీక్ష నేడు జరుగనుంది. అన్ని పరీక్షల కేంద్రాలలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మహబూబ్ నగర్ జిల్లా పాలిసెట్ కోఆర్డినేటర్ జి మోహన్ బాబు ప్రభుత్వ మహబూబ్ నగర్ జిల్లా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ తెలిపిన సమాచార ప్రకారం నేడు తెలంగాణ రాష్ట్రం నిర్వహించే పాలిసెట్ ఇంజినీరింగ్ డిప్లొమా, నాన్ ఇంజినీరింగ్, టెక్నాలజీ, వ్యవసాయ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి జిల్లా కేంద్రంలో 5 పరీక్ష కేంద్రాలలో నేడు ఉదయం 11 గంటల మధ్యాహ్నం 1.30 గంటల వరకు రాష్ట్రవ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో ఈ పరీక్షను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ ఎం వి ఎస్ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ బాల బాలికల జూనియర్ కళాశాల, ప్రభుత్వ డైట్ కళాశాల ఐదు పరీక్ష కేంద్రాలలో 3381 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు వెల్లడించారు. పరీక్ష సమయాన్ని కంటే గంట ముందే పరీక్ష కేంద్రంలో అనుమతిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు సమయస్ఫూర్తిని పాటిస్తూ పరీక్ష కేంద్రాల వద్ద హాల్ టికెట్ ఆధార్ కార్డ్ వాటర్ బాటిల్లతో చేరుకోవాలని సూచించారు. ఈ పరీక్ష ఆఫ్ లైన్ విధానంలో రాష వ్యాప్తంగా జరగనుంది. పాలిటెక్నిక్ (డిప్లొమా) కోర్సుల్లో ప్రవేశానికి 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ మండలి (%వాదీుజు%) ఆధ్వర్యంలో పరీక్ష నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు నిమిషం ఆలస్యంగా వచ్చినా వెనక్కి పంపిస్తామని పాలీ సెట్ నియమ నిబంధనలు పాటిస్తామని పేర్కొన్నారు. పరీక్ష సెంటర్ సమాచారాన్ని తెలుసుకునేందుకు ఎస్‌బీటెట్ టీజీ యాప్‌ను అందుబాటులోకి ఉన్నట్లు తెలిపారు. ఇప్పటికే పాలీసెట్ అడ్మిట్ కార్డులు కూడా విడుదలైనాయి. ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.

# సీఎం సహాయనిధి పేదలకు వరం

## - ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో మక్తల్ పట్టణానికి చెందిన పసుల సుకన్య 20000, కొల్పూర్ మహేశ్వరి 29000, వాణిశ్రీ 22000, షేక్ జహంగీర్ 32000 రూపాయలు విలువగల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేదలకు వరం లాంటిదని అన్నారు. నిరుపేద కుటుంబాల తల్లిదండ్రులు సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మక్తల్ పట్టణ అధ్యక్షులు రవికుమార్, డైరెక్టర్స్ ఫయాజ్, శాలం బీన్ ఉమర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గొల్లపల్లి నారాయణ బోయ నరసింహ, బిస్కెట్ నాగరాజు, శంషాద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన నేపథ్యంలో సభస్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో ఏజెన్సీ గ్రామాల్లో ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెడుతున్న ఇందిరా సౌర గిరిజల వికాసం పథకం ప్రారంభానికి ఈ నెల 18న తెలంగాణ రాష్ట ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి అచ్చంపేటకు రానున్న సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ బదవత్ సంతోష్ , డిఎఫ్ఓ, ఐటిడిఏ పిఓ, రోహిత్ గోపిడి, డి.ఎస్.పి శ్రీనివాసులు, ఐకేపీ అధికారుల,మహిళా సంఘాలు , మరియు పోలీస్ డిపార్ట్మెంట్ సిఐ,ఎస్ఐ, డిపార్ట్మెంట్, ఐటీడీఏ, ఉన్నత అధికారులతో కలిసి సభ ప్రాంగణంలో పి ఏ సి సభ్యులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఏర్పాట్లను పరిశీలించారు. అమ్రాబాద్ మచారం గ్రామంలోని సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను ఎలాంటి ఇబ్బందులు కాకుండా అధికారులు అందరూ అందుబాటులో ఉండి ఈ పర్యటన విజయవంతం చేయాలని వారు సూచిం చారు. అలాగే పథకం వివరాలను వెల్లడించారు. కార్యక్రమంలో సిబిఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ అనురాధ,,అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ జలంధర్ రెడ్డి మరియు నామినేటెడ్ ఛైర్మెన్ లు మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, మహిళా సంఘాలు, పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
మంగళవారం
13 మే 2025

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్, ట్రాక్టర్ పట్టివేత : మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్





**మద్దూరు మేజర్ న్యూస్ :** మండల పోలీస్ స్టేషన్ పరిధిలో అక్ర మంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ ను టాస్క్ఫోర్స్, మద్దూరు పోలీ సులు సంయుక్తంగా దాడులు నిర్వహించి ఎక్కమేడు గ్రామ శివారులో పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించి డ్రైవర్ ఏ. వీరప్ప, ఓనర్ ఎం. జయరాం, కోయిలకొండ మండలానికి చెందిన వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ను భూనీడు గ్రామ శివారులో మద్దూర్ పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించి బూనీడు కు చెందిన ట్రాక్టర్ ఓనర్ హన్మీ రెడ్డి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు. మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ గారు హెచ్చరించారు.

## వడదెబ్బ నుండి ప్రజలు రక్షించుకోవాలి

### - ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని సూచించిన సారథి ప్రభుత్వ కళాకారులు



**మల్దకల్ మేజర్ న్యూస్:** ప్రస్తుత మండే ఎండాకాలంలో ప్రజలందరూ వడదెబ్బ భారి నుండి కాపాడుకొని వేసవిలో జాగ్రత్తలు తీసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారథి ప్రభుత్వ ఉద్యోగులు పాటల రూపంలో డప్పు కొడుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. రాష్ట్ర చైర్మన్ వెన్నెల గద్దర్, జిల్లా కలెక్టర్ బి. ఎం సంతోష్ ఆదేశాలతో డిపిఆర్ఓ ఆరీఫుద్దీన్ సౌజన్యంతో సాంస్కృతిక సారథి జిల్లా ప్రభుత్వ కళాకారుల అధ్యక్షులు మొహమ్మద్ రాహుల్ నేతృత్వంలో సోమవారం మల్దకల్ మండలం మద్దెల బండ గ్రామంలో ప్రజలు కళాకారులు ప్రసాద్.రమాదేవి.కేశవులు.భూపతి. హజరత్. స్వామి.కవిత.కృష్ణ.ప్రజలకు ఎండల నుండి కాపాడుకోవడానికి తగు జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు.

## ప్రజావాణికి 75 ఫిర్యాదులు



**గద్వాల మేజర్ న్యూస్:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యల పరిష్కారానికి ప్రజల నుండి 75 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను సమర్పించారు. వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైతులను అడ్డంగా దోచుకుంటున్న రైస్ మిల్లర్స్ పై క్రిమినల్ కేస్ లు నమోదుచేయాలి



**మరికల్ మేజర్ న్యూస్:** నారాయణపేట జిల్లా మరికల్, నర్వమండలం రాంపూర్ రైస్ మిల్లులను సిపియం జిల్లా కార్యదర్శి జి వెంకట్రామారెడ్డి, గోపాల్ బృందం పరిశీలించింది. అనంతరం వరిధాన్యం తెచ్చిన రైతులతో సమస్యలు అడిగితెలుసుకున్నారు.మరికల్ కు చెందిన సాయిబాలాజీ రైస్ మిల్ ,రాంపూర్ కుచెందిన సాయిరాం రైస్ మిల్లు యాజమాన్యం క్వింటాలుకు తరుగుపేరుతో,సంచి తూకంపేరుతో 6నుండి 7కేజీ లవరకు దోచుకుంటున్నారని అన్నారు.ప్రభుత్వ నిబంధనలప్రకారం 40కేజీ ల బస్తాకు 580గ్రాములు తీయాల్సిఉండగా అంటే క్వింటాలుకు కిలో నాలుగువందలగ్రాములు మాత్రం సంచితూకం క్రింద తగ్గించాలి కానీ మిల్లర్స్ మాత్రం ఆరునుండి ఎడుకిలోల వరకు దోచుకుంటున్నారు. రాయకోడ్ కు చెందిన ఓరైతు 280క్వింటాళ్లు తెస్తే 18.50క్వింటాళ్ల తగ్గించి బిల్లు ఇచ్చారు ప్రభుత్వ లెక్క ప్రకారం నాలుగు క్వింటాళ్లు మాత్రమే తగ్గించాలి.ఈ రకంగా మిల్లర్స్ రైతులను పట్టపగలు దోచుకుంటున్న సంబందిత అధికారులు మాత్రం చోద్యం చూస్తుకుర్చుంటున్నారు. ఇట్టివిషయం అక్కడినుండే సంబందిత డిఎస్ఓ,కలెక్టర్ పీఎస్ కు ఫోన్ ద్వారా కంప్లెంట్ చేసామని వారు తెలిపారు.వెంటనే కలెక్టర్ స్పందించి సంబందిత అధికారులతో కలిసి రైస్ మిల్లు లు పరిశీలించి రైతులను దోచుకుంటున్న మిల్లర్స్ పై క్రిమినల్ కేస్ లు నమోదు చేసి రైతులనుండిదోచుకున్న దాన్యండబ్బులు రైతులఖాతలో జమచేయాలి లేకపోతె ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపియం నాయకులు మహేందర్ ,చంద్రాములు,రైతులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల్లో నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

### - జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్



**కోయిలకొండ మేజర్:** మండలంలో ఉన్న ఎరువుల దుకాణాల యజమానులు రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్ తెలిపారు సోమవారం మండలంలో ఉన్న ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి వేమరెడ్డి తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎరువుల దుకాణాలలో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఎవరైనా నాసిరకం విత్తనాలు అమ్మడానికి ప్రయత్నిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని ఎరువుల డీలర్లను వారు హెచ్చరించారు. అంతకుముందు మండలంలో ఉన్న వరి కొనుగోలు కేంద్రంలో ఉన్న వరి ధాన్యాన్ని పరిశీలించారు. మండలంలో ఉన్న రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రజావాణికి 28 ఫిర్యాదులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అధికారులకు సూచించారు. ప్రజావాణి సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 28 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్ పి.సి.ఈ.ఓ.ఎం.వి. శైలేష్,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలను నిర్మూలించాలి



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం విఠలాపురం గ్రామంలో సోమవారం ఉపాధి కూలీలకు మహిళా శిశు సంక్షేమ శాఖ వారి జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాల్య వివాహాలను నివారించడం, బాల కార్మికులను నిర్మూలించడం, వివిధ హింసల నుండి పిల్లలను రక్షించడం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లా బాలల సంరక్షణ అధికారి నరసింహ మాట్లాడుతూ బాలలందరు శ్వేతాయుత వాతావరణం లో పెరగాలని, చిన్న వయస్సులో పెళ్ళిలు చేయడం చట్ట రీత్యా నేరమని, బాల్య వివాహాలు చేయడం వల్ల కలిగే సమస్యలు, నష్టాలు గురించి అవగాహన కల్పించారు, మరియు బాల కార్మిక వ్యవస్థ వలన పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుందని అందుకే పిల్లలను బడికి క్రమం తప్పకుండా హాజరు అయ్యేలా చేయాలని తల్లితండ్రులకు సూచించారు. బాలల సంరక్షణ కౌన్సిలర్ సురేష్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు పిల్లల పైన ఆధారపడి ఉందని, అందుకు బాలల అభివృద్ధి దేశాభివృద్ధి అని పిల్లలు ఆరోగ్య వంతం గా విద్యాతో పాటుగా ఆటలలో రాణించాలని అన్నారు, బాలలపై ఏవిధమైన వేధింపులు, అకృత్యాలు, హింస జరగకుండా ఉండటంతో పాటు పిల్లలంతా ఆనందంగా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత తల్లితండ్రులు మీద ఉందని అన్నారు . మరియు బాల్య వివాహాలు, బాల కార్మికులు మరియు బాలల పై జరిగే శారీరక, మనషిక మరియు లైంగిక వేదింపులు నుండి రక్షణకై చైత్యనం అవ్వాలని మరియు ఇట్టి సమాచారాన్ని 1098 కాల్ చేసి సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలల సంరక్షణ కౌన్సిలర్ సురేష్, ఉమెన్ హబ్ చిట్టెమ్మ, చైల్డ్ లైన్ కళావతి, ఫీల్డ్ అసిస్టెంట్ దేవరాజు, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## దున్న పోతులు కాడెద్దులుగా వ్యవసాయం చేస్తున్న రైతు



**మల్దకల్ మేజర్ న్యూస్:** వ్యవసాయం అంటేనే ఖర్చుతో కూడుకున్న పని. దుక్కి దున్నడం మొదలుకొని విత్తనాలను విక్రయించే వరకు పెట్టుబడి పెట్టాల్సిందే. ఇలాగే ఓ రైతు దుక్కి దున్నడానికి ట్రాక్టర్ కు కిరాయి ఇచ్చే సోమత లేక, సొంత ఎడ్లను కొనంత డబ్బులు లేకపోవడంతో దున్నపోతులతో వ్యవసాయ పనులు చేస్తున్నాడు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం సద్ద లోని పల్లి గ్రామంలో సోమవారం బట్రాత్ మురళి %ా%/0 బి తిమ్మయ్య తన పొలం ఒక ఎకరా భూమి, కౌలుకి మూడు ఎకరాలు సాగు చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎద్దులు 1,20,000 నుంచి 1,50,000 వరకు రేట్లు ఉన్నాయని అంత డబ్బులు పెట్టి కొనలేని స్థితిలో ఉన్నాను అన్నారు. పోయిన వారంలో రెండు దున్నపోతులను 40 వేలు పెట్టి తెచ్చానని రైతు తెలిపారు. ఒక ఎకరాకి 1000 నుంచి 2000 వరకు బాడిగ రేట్లు పెరిగాయని అందుకే దున్నపోతులను కొన్నానని బట్రాత్ మురళి తెలిపారు. దున్నపోతుల వల్ల బాడీగా ఖర్చులు తగ్గుతాయని, దానివల్ల పొలంలోకి ఎరువు, ఫర్టిలైజర్ మందులు కొంటున్నాం ,ఒక రైతుకు సంవత్సరానికి 50 వేలు మిగులుతున్నాయా అన్నారు.

## ఆలయ అభివృద్ధికి విరాళం సూర్య చంద్ర ఫౌండేషన్ అధినేత ఎస్ సూర్య మోహన్ రెడ్డి



**మరికల్ మేజర్ న్యూస్:** పెద్దచింతకుంట గ్రామంలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈశ్వర ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి సూర్యచంద్ర ఫౌండేషన్ అధినేత ఎస్ సూర్య మోహన్ రెడ్డి 33 వేల రూపాయలు ఆలయానికి విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవం ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శివరాం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నర్సింగ్ కేర్ వ్యవస్థను స్థాపించుటకు మూల కారణమైన నైటింగేల్ ఫ్లోరెన్స్ జన్మదినం పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు, ఈ సందర్భంగా డాక్టర్ శివరాం మాట్లాడుతూ రాత్రి పగలు అనే తేడా లేకుండా రోగుల పట్ల నర్సులు చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు, నర్సింగ్ సిబ్బందికి అంతర్జాతీయ నర్సుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు యశోద, విష్ణు, పాండురంగ, స్వప్న, నర్సింగ్ సూపరిండెంట్ పద్మ, శిరోమణి, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్స్ బాలమణి, జాయ్ మెర్సీ, సునీత, ఫార్మసిస్ట్ మైకేల్ మనోహర్, ల్యాబ్ అన లిస్టు భారతి, రహీం, రఘు, ఆరోగ్య మిత్ర, శానిటేషన్, ఆస్పత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

## లక్ష్మాపూర్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు సోమవారం అచ్చంపేటవర్గం అమ్రాబాద్ మండలం లక్ష్మాపూర్ గ్రామంలోనూతనంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. 1)అధ్యక్షులు: పెర్ముల శ్రీశైలం 2) ఉపాధ్యక్షులు: జక్కా తిరుపతి,3) ఉపాధ్యక్షులు 2: జి. సూర్యనారాయణ 4) ప్రధాన కార్యదర్శి: పెర్ముల అశోక్,5) కోశాధికారి: గుడిగమొల్ల ఉసేన్ 6 సహాయ కార్యదర్శులు బొంతల. పర్వతాలు .జక్కా.మల్లయ్యా,7) ప్రచార కార్యదర్శి: దాసరి శ్రీశైలం 8) సలహాదారులు : మోతమరి. బాలనారాయణ 9)ఎర్ర. ఆంజనేయులు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరి నారాయణ గౌడ్. కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బాలలింగం గౌడ్, అమ్రాబాద్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మండలి శివ, సింగిల్ వుండో డైరెక్టర్ కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుమలయ్య, మాజీ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఖైరత,పార్టీ సీనియర్ నాయకులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కున్సి గ్రామంలో ఎస్సీ వాడలో సోమవారం సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులను గ్రామ పెద్దలు ప్రారంభిం చారు. వారు మాట్లాడుతూ ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల నుంచి రూ.13 లక్షల మంజూరు కాగా 200 మీటర్ల డ్రైనేజీ,180 మీటర్ల మేర సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. అంతకుముందు గ్రామ పెద్దలు నిర్మాణ పనులకు ప్రత్యేక భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వామినాథ్,సోమ శేఖర్ గౌడ్,నల్లే నర్సప్ప, పల్లె సురేష్, రాంచందర్,రాజప్ప గౌడ, రాంచందర్ మాస్టర్,ఆంజనేయులు గౌడ్, సిద్ధప్ప మాస్టర్, సుదర్శన్, శరణప్ప గౌడ, పిట్టల ప్రభు, బి. నర్సప్ప, రాము, చంద్రశేఖర్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మారుతున్న కాలానికి అనుగుణంగా బోధన సాగించేలా ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు

### - డిఈఓ రమేష్ కుమార్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకొని తరగతి గదిలో బోధన సాగించేలా, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా, వారి నైపుణ్యాలను మెరుగుపర ుస్తూ, విద్యార్థుల భవిష్యత్తుకు దోహదపడుతుందని శిక్షణా తరగతుల్లో ఉపాధ్యాయు లు, తమ పనితీరును మెరుగుపరుచుకోవడం ద్వారా, విద్యార్థులకు ఉత్తమమైన విద్యను అందించగలరని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు. ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ తరగతులు మొదటి విడత శిక్షణ 13 నుంచి 17వ తేదీవరకు, రెండో విడత శిక్షణ 19 నుంచి 23 వరకు, మూడో విడత ఈ నెల వారి27 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించనున్నారని శిక్షణ తరగతుల ఇన్చార్జిలు, జిల్లా రీసోర్స్ పర్సన్ల సంసిద్ధత సమావేశాన్ని సోమవారం డిఇఓ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ మంగళవారం నుండి ప్రారంభం కానున్న ఉపాధ్యాయుల శిక్షణా తరగతులకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించి శిక్షణా తరగతులను విజయవంతంగా కొనసాగించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఉపాధ్యాయులు రోజూ ఉదయం 9.30 గంటలకు శిక్షణ తరగతులకు ప్రతి ఉపాధ్యాయుడు విధిగా హాజరు కావాలని కోరారు. డిజిటల్ ఎడ్యుకేషన్, కాంటెంట్ ఎనిచ్మెంట్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, లైఫ్ స్కిల్లింగ్ అవుట్కమ్స్ తదితర విషయాలపై సమగ్ర శిక్షణా తరగతులను నిర్వహించాలని సూచించారు. బిజినపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుల శిక్షణ తరగతులు, తెలకపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుల శిక్షణా తరగతులు, తాడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్రం, ప్రత్యేక అవసరాల విద్యా ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు, కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఎమ్మార్పీలకు శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు డిఇఓ తెలిపారు. శిక్షణ కార్యక్రమాలకు డిఇఓ డైరెక్టర్గా, కోర్సు కోఆర్డినేటర్లుగా మండల విద్యాధికారులు, క్వాలిటీ కోఆర్డినేటర్గా సమగ్ర శిక్ష జిల్లా సెక్టోరియల్ అధికారులు వ్యవహరిస్తారని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకొని శిక్షణ తరగతులు మరింత ప్రతిభను ప్రదర్శించేలా సాగించేలా రివర్స్ పర్సన్లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధ్యాయులు నేర్చుకున్న అంశాలను నేరుగా పాఠశాలల్లో అమలు చేసేలా కార్యాచరణ ప్రణాళిక ప్రకారం నాణ్యమైన విద్యను అందిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా వ్యవస్థను బలోపేతానికి చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పని స్తున్న 3513 మంది వివిధ స్థాయిల ఉపాధ్యాయులు శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యార్థుల మెరుగైన అభ్యసన సామర్థ్యాలను సాధించడంకోసం ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులను నిర్వహిస్తోందని, ఉపాధ్యాయులు శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా విద్యార్థులకు అభ్యసన సామర్థ్యాలు పెంపొందించే విధంగా ఉపాధ్యాయులంరూ సంసిద్ధులు కావాలన్నారు. విద్యార్థుల్లో అంతర్గతంగా దాగివున్న ప్రతిభ, సామర్థ్యాలను వెలికితీయడానికి ఉపాధ్యాయులు విద్యార్థులతో పరస్పరం చర్చించుకుని నేర్చుకునే పద్ధతిని అలవరచుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి సాంకేతికను అందించుకుని విద్యాప్రమాణాలను పటిష్టపరుచుకునేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా నోడల్ అధికారి కురుమయ్య, అకాడమిక్ మానిటరింగ్ అధికారి షర్ఫుద్దీన్, సీఎం బరపటి వెంకటయ్య,జిసిడిఓ శోభారాణి, టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు, ఏయస్ఓ మురళీధర్ రెడ్డి, కల్వకుర్తి, తాడూర్, తెలకపల్లి యంఈఓలు శంకర్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, శిక్షణ తరగతులు అందించే ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

### - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ నరసింహ




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కల్వకుర్తి పట్టణంలోని టీఎన్జీవోస్ భవన్ లో సోమవారం సిపిఐ పార్టీ జిల్లా సమితి సమావేశం నిర్వహించారు, ఈ సమావేశానికి ముఖ్య అతిథులు గా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ బాల్ నరసింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన నిరు పేదలందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్లు గ్రామంలో ఎంత మందికి మంజురయ్యాయో గ్రామ పంచాయతీ నోటిస్ బోర్డు పై లిస్ట్ వేయాలని తెలిపారు. రాజీవ్ యువ వికాస్ పథకంలో దరఖాస్తు పెట్టుకున్న ప్రతి నిరుపేద యువకులకు సివిల్ స్కోర్ తో సంబంధం లేకుండా లోన్లు ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. ఆగష్టు మొదటి వారంలో సిపిఐ జిల్లా 3వ మహాసభలు కల్వకుర్తి పట్టణంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో లో సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు ఎం.డి ఫయాజ్ కేశవులు గౌడ్, వార్ల వెంకటయ్య, ఈర్ల చంద్రమౌళి, ఇందిరా విజేయుడు నరసింహ, శంకర్ గౌడ్, డాక్టర్ శ్రీనివాస్, పులిజాల పరశురాం, బాల మురళి, తుమ్మల శివుడు, శివ శంకర్, గడ్డం శ్రీను, లక్ష్మీపతి, బిజ్జ శ్రీనివాస్, కిరణ్, బొల్లెద్దుల శ్రీనివాస్, మర్యాద వెంకటయ్య, మధు, ప్రేమ్ తదితరులు ఉన్నారు.

## అందరం ఐక్యంగా వనపర్తి జిల్లాను మత్తు రహిత జిల్లాగా మార్చుదాం

### - మత్తు పదార్థాలపై విద్యాశాఖ అధికారులు విద్యార్థులకు అవగాహన కల్పించాలి

### - జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ వెంకటేశ్వర్లు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లాను నషాముక్తి జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం ప్రజావాణి హాల్లో జరిగిన జిల్లా స్థాయి నార్కోటిక్, నషాముక్త్ భారత్ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు. మత్తు పదార్థాల సేవించడం వల్ల జరిగే అనర్థాల పై యువతకు అవగాహన కల్పించాలని, విద్యా శాఖ అధికారులతో పాటు తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు గట్టి నిఘా పెట్టీ గంజాయి రవాణా, సేవించే వారిని అరికట్టాలని సూచించారు. ఒకప్పుడు పట్టణ ప్రాంతానికి పరితమైన గంజాయి వాడకం గ్రామీణ ప్రాంతానికి పాకుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య మాట్లాడుతూ తమ పిల్లలు మత్తుపానియాల బారిన పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లలపై ఒక నిఘావేసి ఉంచాలని కోరారు. విద్యాలయాలు, ఆసుపత్రులకు 100 మీటర్ల పరిధిలో పాన్, గుట్కా, సిగరెట్ వంటి పదార్థాలు అమ్మకుండా పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. స్పెషల్ క్యాంపెయిన్ లు నిర్వహించి యువతకు అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా పాఠశాలలు, కళాశాలల ఆవరణలో మత్తు పదార్థాలు సేవించడం వల్ల జరిగే అనర్థాల పై ఫ్లెక్సీ లు కట్టి అవగాహన కల్పించాల్సిందిగా జిల్లా సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు. డి.సి.ఆర్.బి. డి.ఎస్పీ ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ జిల్లాలో 2017 నుంచి గంజాయి కేసులు నమోదు అవుతున్నాయని, ఇటీవల వీపనగండ్ల మండలంలో ఒక పశువుల కాపరి గడ్డి వాములో గంజాయి దాపెట్టి ఉంచిన ఉదంతం వచ్చిందన్నారు. గంజాయి సేవించే వారు, రవాణా చేసే వారి పై పోలీస్ శాఖ గట్టి నుఘావేసి ఉంచిందని దొరికిన వెంటనే కేసులు బుక్ చేసి జైలుకు పంపిస్తున్నట్లు తెలియజేశారు. జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, పి.డి. డీఆర్డిఒ ఉమాదేవి, ఆబ్కారీ శాఖ, విద్యా శాఖ అధికారులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తు చేసుకున్న బీసీ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** రాజీవ్ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్న బిసి అభ్యర్థులకు ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు ఎంపీడీవో మోహన్ లాల్ తెలిపారు. మొత్తం 732 అభ్యర్థులు అప్లై చేసుకోగా 487 అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరైనారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న యూనిట్లను పరిశీలించి విద్యార్హత ఒరిజినల్ పత్రాలను పరిశీలించడం జరిగిందని పేర్కొన్నారు. మంగళవారం 13 తారీకు ఎస్సీ అభ్యర్థులకు కు ఇంటర్వ్యూలు ఉంటాయని అభ్యర్థులు గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.

## చౌడేశ్వరి దేవి ఆలయ పునఃనిర్మాణానికి ప్రత్యేక పూజలు



**బిజినేపల్లి మేజర్ న్యూస్:** శిథిలావస్థకు చేరిన యాదవుల ఆరాధ్యదైవం చౌడేశ్వరి దేవి ఆలయ పునః నిర్మాణానికి ఎమ్మెల్యే డాక్టర్ కూచకళ్ల రాజేష్ రెడ్డి సోమవారం ప్రత్యేక పూజలు చేసి మాట్లాడారు. యాదవుల ఇష్ట దైవం చౌడేశ్వరి దేవి ఆలయం పునః నిర్మాణానికి అన్ని రకాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అలయ నిర్మాణానికి భూమి పూజ చేసి నిర్మాణ పనులను ప్రారంబించి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ఉంటే ఏరంగంలోనైన విజయం సాధిస్తామని అన్నారు. ఎంతో ప్రాశస్తి కల్గిన అమ్మవారి ఆలయ పునఃనిర్మాణంలో తనను భాగస్వామ్యుడిని చేసిన మండల యాదవ సంఘం కులస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎలాంటి సహాయ సహాకారాలైన అందించేందుకు సిద్ధంగా ఉన్నానని యాదవులకు ఆయన భరోసా కల్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, యాదవ సంఘం నాయకులు ఉన్నారు.

## కన్నుల పండువగా కళ్యాణం... వైభవంగా మహారథోత్సవం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** షోడశబాహు లక్ష్మీనరసింహ శ్రీ రాఘవేంద్ర స్వామి ఆలయంలో సోమవారం కనుల పండుగగా కల్యాణోత్సవం, వైభవంగా మహా రథోత్సవ వేడుకలు జరిగాయి. హరిదాసుల సంకీర్తనల మధ్య వైభవ వేదంగా జరిగాయి. అంతకుముందు జోషి రఘు ప్రేమాచారి లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ వేడుకలను కమనీయంగా నిర్వహించారు. వేద మంత్రోచ్ఛారణ మధ్య శాస్త్రబద్ధంగా కళ్యాణం కొనసాగింది. ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల తో పాటు విశేషంగా పంచామృత అభిషేకం , పుష్పార్చన అలంకరణ వసంత పూజ తదితర ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నరసింహచారి విద్వాన్ అనిల్ దేశాయి, శ్రీ రాఘవేంద్ర సేవా సమితి సభ్యులు, శక్తిపీఠం వ్యవస్థాపకులు స్వామి శాంతానంద పురోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## వైభముగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కల్యాణం



**మాగనూరు మేజర్ న్యూస్..** మండల కేంద్రంలోని ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి నూతన కళ్యాణ మండపంలో అధిష్టింపజేశారు. నిత్యకళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారికి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## వైభవంగా రామాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

### - 425 మంది భక్తులకు అన్నప్రసాద పంపిణీ



**నాగర్‌కర్నూల్ రూరల్ మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీ సీతారామ స్వామి దేవాలయంలో వైశాఖమాసం పౌర్ణమి సందర్భంగా సోమవారంనాడు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలు 12మంది దంపతులతో సామూహికంగా భక్తులచే శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ వ్రతాలు చేయడంతో భక్తులకు కోరిన కోరికలు మరియు వారికి దారిద్ర్యం తొలగి,అష్ట ఐశ్వర్యాలు సిరి సంపదలు సిద్ధస్తాయని,విశేషంగా పుణ్య ఫలితం భక్తులకు అందుతుందని రామాలయం ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ అన్నారు. ఆలయంలో ప్రతి నెల పౌర్ణమి రోజు వ్రతాలు నిర్వహిస్తున్నారని,విశేష అభిషేకం,శివభిషేకపూజలు నిర్వహించారు. భగవంతుని అనుగ్రహం సూక్ష్మ మార్గంలో పొందుటకు,దోష నివారణ జరుగుటకు తమకు తోచిన విధంగా తమ శక్త్యానుసారం , పూజలు,వ్రతాలు నిర్వహించడంతో భగవంతుని ప్రసన్నం చేసుకొని వారి ఆపదలు తొలగి,కోరికలు నెరవేర్చే విధంగా స్వామి అనుగ్రహిస్తాడనీ ఆయన తెలిపారు. ఆలయ ఆవరణలోని శివాలయంలో పరమశివుని భక్తులు దర్శించుకున్నారు. రామాలయ అన్నప్రసాద కమిటీ వారికి సామూహికంగా అన్నప్రసాదాన్ని భక్తులకు అందజేశారు.నిత్య విష్ణుసహస్రనామ పారాయణ కమిటీ సభ్యులు,సాయి భక్తులు స్వామి వారిని కీర్తిస్తూ కీర్తనలు భజనలు చేశారు.భక్తులకు వేద ఆశీర్వచనం,తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.రామాలయ అన్నప్రసాద కమిటీ వారిచే ఏర్పాటు చేసిన సామూహిక భోజనాలలో 425మంది భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ సభ్యులు కందడై శ్రీనివాస చార్యులు, కరుణశ్రీ ,అర్థం రవీందర్,టి.మల్లేష్,గొల్ల రాములు,రమాదేవి,రత్నమాల,శారద,, నారాయణ, శివ,పుల్లయ్య, బాలస్వామి, చారి,నరసింహ గౌడ్, సాయిభక్తులు,నిత్య విష్ణు సహస్ర పారాయణం కమిటీ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో రు. 2.50 లక్షల కోట్లు కేటాయించాలి

### - తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నరసింహ డిమాండ్



**లింగాల, మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం అమలుకు సంవత్సరానికి రెండున్నర లక్షల కోట్ల రూపాయలు కేటాయించి దేశంలోని కూలీలకు ఉపాధి కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక జిల్లా కార్యదర్శి నరసింహ డిమాండ్ చేశారు.ఈనెల 20 న దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టిన గ్రామీణ బందును జయప్రదం చేయడం కోసం జిల్లా వ్యాప్తంగా ప్రచారం చేస్తున్న క్రమంలో సోమవారం లింగాల మండల కేంద్రంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పథకం కూలీలకు పని ప్రదేశంలో కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కూలీలకు పెండింగ్ బిల్లు ఇవ్వాలన్నారు.రోజుకు కూలీ 600 రూపాయలు ఇవ్వడంతో పాటు సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని అన్నారు. వ్యవసాయ కూలీలకు కేంద్ర ప్రభుత్వం సమగ్ర చట్టం తీసుకొచ్చి ప్రభుత్వ ఉద్యోగులకు కల్పించి అన్ని సౌకర్యాలను కల్పించాలన్నారు. రేషన్ షాపుల్లో కేరళ తరహాలో 14 రకాల సరుకులు పంపిణీ చేయాలన్నారు. ఈనెల 20న జరిగే గ్రామీణ బందును రూరల్ వర్కర్లు పనులు చేయకుండా బంద్ పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ద్యాగా శివయ్య,సిఐటియు నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.

## నూతన విద్యుత్ ట్రాన్స్ఫారం ప్రారంభించిన బంగి ప్రియాంక



**గద్వాల మేజర్ న్యూస్:** గంజిపేట 15వ వార్డులో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో మరియు వారి ఆదేశాల మేరకు నూతన విద్యుత్ ట్రాన్స్ఫారం ప్రారంభించిన.15వ వార్డ్ మాజీ కౌన్సిలర్ బంగి ప్రియాంక సుదర్శన్ వార్డులో కొన్ని నెలల నుంచి వోల్టేజ్ సమస్య ఉందని స్థానికులు నా దృష్టికి తీసుకురావడంతో వెంటనే అధికారులతో మాట్లాడి మంజూరు చేయించి నూతన ట్రాన్స్ఫారం. స్థానికులతో కలిసి ప్రారంభించడం జరిగింది. విద్యుత్ కోత లో-వోల్టేజ్ విద్యుత్ సమస్యతో ప్రజలు ఇబ్బంది పడకుండా శాశ్విత పరిష్కారం ఏర్పాటు చేసినట్లు మాజీ కౌన్సిలర్ బంగి ప్రియాంక సుదర్శన్ అన్నారు. గంజిపేట 15వ వార్డులో నూతనంగా 66 కిలో వాట్స్ నూతన విద్యుత్ ట్రాన్స్ఫారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు సరఫరా చేసే విద్యుత్ విషయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ శాఖ అధికారులు సహకరించాలని తెలిపారు.రాబోయే వేసవి కాలంలో విద్యుత్ అంతరాయం లేకుండా అవసరమైన ప్రదేశాల్లో నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈసందర్భంగా వార్డు ప్రజలందరూ ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డికి మాజీ కౌన్సిలర్ బంగి ప్రియాంక సుదర్శన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ్ పెద్దలు, మరియు వార్డ్ విద్యుత్ అధికారులు, వార్డు యువకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా బుద్ధ పూర్ణిమ వేడుకలు



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని డా. బూర్గుల రామకృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ , పీజీ కళాశాల లో గల తెలంగాణ బొటానికల్ గార్డెన్‌లో బుద్ధ పూర్ణిమ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక కౌన్సిలర్ దేశవాళీ సతీష్, గార్డెన్ సమన్వయకర్త డా. బి. సదాశివయ్య గార్డెన్ లోని బుద్ధ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా గార్డెన్ సమన్వయకర్త డా. సదాశివయ్య మాట్లాడుతూ కౌన్సిలర్ సతీష్ సహకారంతో గార్డెన్ లో బుద్ధ విగ్రహాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. అప్పటి నుండి బుద్ధ పూర్ణిమ, బుద్ధోస్తవం లాంటి పండుగలను జరుపుతున్నాం అన్నారు. కౌన్సిలర్ సతీష్ మాట్లాడుతూ బుద్ధుని జీవితం మనకందరికీ ఆదర్శమని, బాధలు ఎందుకు వస్తాయో దానికి కారణాలేమిటో బుద్ధుడు అన్వేషించి బాధలను తప్పించుకునే మార్గాలను కనుగొన్నారని తెలిపారు. ఆయన మార్గాన్ని మనం ఆచరిస్తే దుఃఖము దరిచేరదన్నారు. తెలంగాణ బొటానికల్ గార్డెన్ లో బుద్ధ విగ్రహం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని ఇక్కడ చాలా ప్రశాంతంగా కూడా ఉందన్నారు. పూలమాల వేసి అనంతరము స్వీట్స్ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు బాలామని, గోపాల్ గౌడ్, రాధాకృష్ణ, పరిశోధక విద్యార్థి రమాదేవి, ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 3 వాలంటీర్ లు భరత్, నందు ఇతర విద్యార్థులు పాల్గొన్నారు.

## యువత మేలుకో గంజాయి మానుకో కరపత్రాలను విడుదల చేసిన ఎమ్మెల్యే



**అచ్చంపేట మేజర్ న్యూస్:** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మచారం గ్రామంలో సోమవారం జలంధర్ రెడ్డి స్వగృహంలో రాజ్యాంగ పరిరక్షణ వేధిక నాగర్ కర్నూల్ జిల్లా వారి ఆధ్వర్యంలో యువతా మేలుకో- గంజాయి మానుకో కరపత్రాలను పిఏసి సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్వాకం వల్ల విచ్చలవిడిగా మాధకద్రవ్యాలు విద్యార్థులకు, యువకులకు అందుబాటులో ఉంచి విద్యార్మలను మత్తులో ముంచి నిరుద్యోగ సమస్యను ఈ విధంగా పరిష్కరించాలనుకొన్నదని దీనివల్ల లక్షలాదిమంది విద్యార్థులు, నిరుద్యోగులు మత్తుకు బానిసలయ్యారని. హైద్రాబాద్ నుండి అమ్రాబాద్ దాకా ప్రతి పల్లెలో 5 నుండి 20 మంది దాకా ఈ మహమ్మారి బారిన పడటానికి కరకులైనరని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బదవత్ సంతోష్ , డీఎఫ్ఓ రోహిత్ గోపిడి, డి.ఎస్.పి శ్రీనివాసులు, సి.బి.ఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ అనురాధ మరియు ఛైర్మెన్ లు మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు



**కోయిలకొండ మేజర్‌న్యూస్:** మండలకేంద్రమైన కోయిలకొండలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ని ప్రత్యేక అలంకరణ చేసి బ్రాహ్మణులు వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా స్వామివారి కల్యాణోత్సవం ఘనంగా జరిగింది. కళ్యాణోత్సవాన్ని గ్రామంలో ఉన్న భక్తులు పాల్గొని తిలకించారు. గ్రామం మొత్తం శ్రీ లక్ష్మీనరసింహస్వామి నమస్కరణం తో మారు మోగింది. అనంతరం భక్తులు స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వచ్చిన భక్తులకు నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారులు రఘురామ చారి , డి ఎం రాఘవేందర్ రావు,గురు, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, గ్రామస్తులు రవి, యాదవ్ కుమార్ రాములు, ఆనందు, కమ్మరి ఆంజనేయులు, వెంకటేశ్వర్లు మఠం రవి తదితరులు పాల్గొన్నారు.

## పీ యూ పరీక్షల నియంత్రణ అధికారిగా డాక్టర్ కె ప్రవీణ నియామకం



**మహబూబ్ నగర్ పియూ మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీ నూతన పరీక్షల నియంత్రణ అధికారిగా భౌతిక శాస్త్రం విభాగానికి చెందిన డాక్టర్ కే ప్రవీణను నియమిస్తూ సోమవారం నియామక ఉత్తర్వులను ఉపకులపతి ఆచార్య జి శ్రీనివాస్ ,రిజిస్ట్రార్ ఆచార్య పూస రమేష్ బాబు అందజేశారు.డాక్టర్ కే ప్రవీణ గతంలో అదనపు పరీక్షల నియంత్రణ అధికారిగా పనిచేశారు .ప్రస్తుతం బీసీ సెల్ డైరెక్టర్ గా, ఎన్ ఎస్ ఎస్ సెల్ కోఆర్డినేటర్ గా సేవలందిస్తున్నారు.డాక్టర్ కే ప్రవీణ మాట్లాడుతూ ,ఈ అవకాశం ఇచ్చినందుకు వీసీ ఆచార్య శ్రీనివాస్ కు,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పూస రమేష్ బాబు లకు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కే ప్రవీణ కు పలువురు అధ్యాపకులు, అధ్యాపకేతరులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# వినతులు సరే.. పరిష్కారం లేవి...?

### - సమస్యలు పరిష్కరించడంలో అధికారుల తీరుపై ప్రజల సంతృప్తి వ్యక్తం....




**నారాయణపేట టౌన్ మేజర్‌న్యూస్ :** జిల్లాలో ప్రజాపాలనలో బాగంగా ప్రజావాణి తీరుతెన్ను. పెద్దసంఖ్యలో వినతులను స్వీకరిస్తున్న అధికార యంత్రాంగం వాటిపై తదుపరి చర్యలు తీసుకోవడంలో మాత్రం ప్రజల మన్ననలు పొందలేకపోతోంది. అధికారుల వద్దకు ప్రజలు వెళ్లి వారి సమస్యలు అర్జీలు పెట్టుకుంటున్న అర్జీలు పెట్టుకుంటున్న ప్రయోజనం శూన్యం. ప్రధానంగా రెవెన్యూ యంత్రాంగం గ్రామ సమస్యలు రోడ్ల సమస్యలపై ఎక్కువగా ఉత్పన్నమవుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. సమస్యల పరిష్కారంలో యంత్రాంగం తీరుపై పెదవి విరుస్తున్న ప్రజానీకం వారి నుండి వినతులు ఎక్కువ వస్తున్నప్పటికీ పరిష్కారం అంతంతమాత్రమే అని జనాలలోని మాట ప్రజా సమస్యలపై సరైన చర్యలు తీసుకోవడం లేదన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. అధికభాగం అర్జీలను పరిష్కరించినట్లు అధికారులు ప్రకటిస్తున్నప్పటికీ ప్రజానీకం మాత్రం అసంతృప్తిని వ్యక్తం చేస్తోంది. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక పేరుతో ప్రభుత్వం ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయం నుంచి గ్రామ స్థాయిలోని వివిధ స్థాయిల్లో ప్రజల సమస్యల పరిష్కారం లక్ష్యంగా వినతులు స్వీకరిస్తోంది. వాటిని నిర్థిష్ట కాల వ్యవధిలో పరిష్కరించాలని ఆదేశించింది. దీనిపై నిరంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్థాయిలో పర్యవేక్షణ సరిగ్గా జరగడం లేదు ఇప్పటి వరకు వచ్చిన అర్జీల సంఖ్య, సకాలంలో వాటిని పరిష్కారం చేస్తున్నారా? ప్రజలు సంతృప్తి చెందుతున్నారా? ఈ విధానాన్ని ఇతరులకు సిఫార్సు చేస్తారా? సమస్యల పరిష్కారం సమయంలో యంత్రాంగం ప్రవర్తన ఎలా ఉంది, మర్యాద ఇస్తున్నారా? వంటి ప్రశ్నలపై అభిప్రాయాలను ప్రభుత్వ అధికారులు స్వీకరించలేకపోతుంది. ఆ సమాచారాన్ని, ఎక్కువ అర్జీల స్వీకరణ, సకాలంలో వాటి పరిష్కరించడం, క్వాలిటీ, వీఐపీల నుంచి అందే వినతుల పరిష్కారం, అందులో క్వాలిటీ వంటి ఐదు అంశాలను ప్రామాణికంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటివరకు జిల్లాలో ఎన్ని అర్జీలు వచ్చాయి ఎన్ని పరిష్కరించినట్లు అధికారులు లెక్కలు చూపలేకపోతునారు చాలా మంది అధికారుల సమస్య పరిష్కారంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు, కొంత మంది కూడా సంతృప్తి చెందుతున్నట్లు తెలుస్తుంది అలాగే జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల అర్జీదారులతో ఫోన్ ద్వారా సమస్యల పరిష్కార సమయంలో అధికార యంత్రాంగం తీరు ఎలా ఉందన్న విషయాన్ని చేకరించవలసిన అవసరం ఉందంటున్నారు. అప్పుడే అర్జిదారులకు కొంత న్యాయం జరుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వివిధ శాఖల అధికారులు ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు సక్రమంగా హాజరు కావడం లేదు. దీంతో కార్యక్రమ ఉద్దేశం నీరుగారుతోందని జిల్లా అధికారులు వ్యవసాయశాఖ, రోడ్లు భావన నిర్మాణ శాఖ పశుసంవర్ధక శాఖ అధికారులు, ఇతర శాఖ అధికారులు తూతూ మంత్రంగా హాజరు అవుతూ ప్రజా సమస్యలు అంటే లెక్కలేకుండా పోతుందని నెలలు గడుస్తున్నా విచారణ జరిపి చర్యలు తీసుకోలేని పరిస్తితిలో జిల్లా అధికార యంత్రాంగం పాలన నత్త నడక సాగుతుందని జిల్లా ప్రజలు అంటున్నారు.

## నర్స్ వృత్తి ఎంతో పవిత్రమైనదని : సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ కిషన్




**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ నర్సింగ్ ఆఫీసర్స్ దినోత్సవ సందర్భంగా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో నర్సింగ్ ఆఫీసర్ నర్సిస్ డే ని. ఘనంగా జరుపుకున్నారు. దీనికి ముఖ్య అతిథి హాస్పిటల్ సూపరిండెంట్, ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కిషన్ నర్సులను ఉద్దేశించి మాట్లాడుతూ నర్సు వృత్తి గౌరవానికి ప్రతీకైనా ఫ్లోరెన్స్ నైటింగేల్ పుట్టినరోజు 1820 మే 12 వ తేదీ. 1854 లో క్రిమియన్ యుద్ధం సందర్భంగా 38 నర్సుల బృందం గాయపడిన సైనికులకు విశిష్ట సేవలు తమ ప్రాణాలు లెక్క చేయక అందించారు. అందుకు ఆ బృంద నాయకురాలు నైటింగేల్ మార్గదర్శకు రాలు. నిరంతరం రాత్రి అంతా సేవలు అందించేందుకు దీపం పట్టుకొని తిరిగేది దీంతో ఆమెను లేడీ విత్ ద లాంప్ అని పిలిచేవారు. ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ నర్సెస్ 1965 నుంచి ఈ రోజున అంతర్జాతీయ నర్సుల దినోత్సవం గా జరుపుకుంటున్నారు. నైటింగేల్ చేసిన త్యాగపూరితమైన కృషి ఫలితంగా నేడు నర్సు వృత్తి కొనసాగడం మే కాదు వైద్య రంగానికి కొత్త వన్నె తెచ్చింది. అందుకు ఇటీవలే నర్సులుగా పిలవబడుతున్న వారిని నర్సింగ్ ఆఫీసర్లుగా ప్రభుత్వం గుర్తించింది. ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రిలో రేయింబవళ్లు రోగులను ప్రమాద బాధితులను కంటికి రెప్పలా కాపాడుతూ వారి బాగోగులు చూస్తున్నది నర్సులు. నర్సులు లేకపోతే హాస్పిటల్ ఉండదు. వైద్యులతో పాటు నర్సులు అందించే సేవలు వెలకట్టలేనిది అందుకే రోగుల పాలిట ప్రత్యక్ష దైవాలు నర్సులు అని పేర్కొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



**అమరచింత, మేజర్ న్యూస్:** ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలను అన్నిటిని నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సోమవారం అమరచింత మండల తహసిల్దార్ కార్యాలయం దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఏ. రవీందర్ మాట్లా డుతూ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిపోయిన దళితులకు అన్ని రకాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో దళితులకు అన్యా యం జరుగుతున్నదని ఆయన ఆందోళన చెందారు. రాజీవ్ యువ వికాసం సీన్ కింద సిబిల్ స్కోర్ నిబంధన పెట్టడం సరికాదని ఆయన కోరారు. ప్రతి నియోజక వర్గంలో దళితులకు ఇందిర మైండ్లలో 50% కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ లు కేటాయించిన వారికి శాశ్వత నివాస పత్రాలు అందించాలని, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న దళితులకు ఇంటి స్థలం, పింఛన్లు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. 2009 విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ స్కూళ్లలో 20 శాతం రిజర్వేషన్లు దళిత విద్యార్థులకు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాల సబ్సిడీలను తక్షణమే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మండల డిప్యూటీ తహసిల్దార్ కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్యాంసుందర్, మండల కన్వీనర్ ఎర్రన్న, ఇజ్రాయిల్, కుతుబ్, రవి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసంలో బ్యాంకర్లదే కీలక పాత్ర

### - ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్




**మక్తల్ మేజర్ న్యూస్ :** రాజీవ్ యువ వికాసంలో బ్యాంకర్లది కీలక పాత్ర ఉంటుందని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. సోమవారం పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జే. ఎం. యల్. బి. సి. సమావేశానికి హాజరయ్యారు. రాజీవ్ యువ వికాసం పథకం మార్గదర్శకాలను వివరించారు. బ్యాంకు నిబంధనల ప్రకారం అభ్యర్థుల అర్హతను ధ్రువీకరించే డాక్యుమెంటేషన్ పూర్తి చేయాలని 15వ తేది లోపు తాత్కాలిక అర్హత గల అభ్యర్థుల జాబితా సిద్ధం చేయాలని తదుపరి ప్రక్రియ కోసం ప్రతి రోజు సంబంధిత ఎంపీడీవోలకు అందించాలని బ్యాంకు మేనేజర్లను కోరడం జరిగింది. ఈ సమావేశంలో ఎల్డిఎం విజయ్ కుమార్, ఈ. డి. ఎస్. సి. కార్పొరేషన్ అబ్దుల్ ఖలీల్, డీఎండబ్ల్యూఓ రషీద్, మున్సిపల్ కమిషనర్ శంకర్, ఎం పి. డి. ఓ. రమేష్ కుమార్, ఎస్. బి. ఐ. కన్వినియర్, బ్యాంకర్లు ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
13 మే 2025

## నేటి ప్రజావాణికి 37, ఫిర్యాదులు
## ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం ప్రజావాణి
## జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్



**నాగర్‌కర్నూల్,మేజర్ న్యూస్:** ప్రజావాణి కార్యక్రమంతో ప్రజల సమస్యలు సత్వరమే పరిష్కరిస్తున్నట్లు అదనపు కలెక్టర్ అమరేందర్,తెలిపారు. సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 37 దరఖాస్తులను అయన స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అమరేందర్ మాట్లాడుతూ %ాా% వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి పిర్యాదులను పోలీస్ అధికారుల సమక్షంలో పరిశీలించిన జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్



**గద్వాల మేజర్ న్యూస్:** శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు ఐపిఎస్ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 9 అర్జీలను జిల్లా ఎస్పీ డి.ఎస్పీ మొగిలయ్య, గద్వాల్, ఆలంపూర్, శాంతి నగర్ సర్కిల్ అధికారుల సమక్షంలో స్వీకరించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పిర్యాదుదారులకు బరోసా కల్పించాలని, ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ లను, పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదులలో వడ్డీకి డబ్బులు తీసుకొని ఇవ్వడం లేదని -02 ఫిర్యాదులు. భూ వివాదాలకు సంబంధించి -02 ఫిర్యాదులు హెూటల్ ను కూల్చాడని -01 ఫిర్యాదు. ఇతర అంశాలకు సంబంధించి -04 ఫిర్యాదులు రావడం జరిగింది.

## ప్రజావాణి ఫిర్యాదులను నిర్లక్ష్యం చెయ్యొద్దు...
### ఏప్పటికప్పుడు పరిశీలించి ప్రజలకు ప్రజావాణి పై నమ్మకం కలిగించాలి....
### జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి...



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనప కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య తో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 66 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజావాణి కార్యక్రమంలో పి డి ఆర్ డి ఏ ఉమాదేవి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 8 గంటల పని దినాన్ని కాపాడుకుందాం : వామపక్ష పార్టీల కార్మిక సంఘాల పిలుపు



**అమరచింత, మేజర్ న్యూస్:** వివిధ కార్మిక రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు ఎనిమిది గంటల పని దినాలకై కార్మికులందరూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని వామపక్ష పార్టీల కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం అమరచింత మున్సిపాలిటీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సిఐటియు, ఏఐటీయూసీ, టి యు సి ఐ, ఐ ఎన్ టి యు సి, బి ఆర్ టి యు ల సంయుక్తంగా రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈనెల 20న జరుగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ఎన్. రమేష్, ఏఐటియుసి జిల్లా నాయకుడు భాస్కర్, టి యు సి ఐ జిల్లా కోశాధికారి సి. రాజు, ఐ ఎన్ టి యు సి జిల్లా నాయకుడు ప్రభుదాస్, బి ఆర్ టి యు నాయకులు అబ్రహం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్. అజయ్, సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా నాయకులు కే రాజన్న లు సంయుక్తంగా నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ కార్మిక చట్టాలను అణచివేస్తూ దేశంలో నాలుగు లేబర్ కోడ్స్ ను తెచ్చి కార్మికులకు తీరని అన్యాయం చేసిందని వారు ఆరోపించారు. కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తున్నదని వారు విమర్శించారు. కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాలు సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబరు కోడ్స్ ను అమలు చేస్తున్నదని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులందరూ ఐక్యంగా ఉండి ఈనెల 20న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతు తెలిపి విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు ఎం. ప్రభాకర్, శ్యాంసుందర్, తిరుపతి, ప్రేమ రత్నం, తదితరులు పాల్గొన్నారు.

## నర్సులను సన్మానించిన విశ్రాంత పీఈటి బి.గోపాలం



**మక్తల్ మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ నర్సుల దినోత్సవం మే 12 సందర్భంగా మక్తల్ పెన్షనర్స్ సంఘం అధ్యక్షుడు బి.గోపాలం ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని గవర్నమెంట్ హాస్పిటల్ 29 మంది నర్సులను, మక్తల్ పెన్షనర్స్ సంఘ అధ్యక్ష కార్యదర్శులు బి. గోపాలం, బి భాస్కర్ శాలువలతో ఘనంగా సన్మానించి అభినందించి అంతర్జాతీయ నర్సుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బి.గోపాలం మాట్లాడుతూ... 1974 నుండి ప్రతి సంవత్సరము ఇటలీకి చెందిన ప్రథమ నర్స్ ఫ్లోరెన్స్ నైటింగేల్ జన్మదినం అయిన మే 12న, అంతర్జాతీయ నర్సుల దినోత్సవం ప్రపంచ అంతట జరుపుకుంటారని, నర్సుల సేవలను, కష్టాలను, త్యాగాలను గుర్తించి వారిని అభినందించుటకు, గౌరవించుటకు, ప్రోత్సహించుటకు వారికి మేము సన్మానం చేయడం జరిగిందని, నర్సింగ్ అంటే అనారోగ్యంతో బాధపడుతున్న వారు, గాయపడిన వారు, వికలాంగులు ,మరణిస్తున్న వారి నిరంతర సౌరక్షణకు బాధ్యత వహించే వృత్తి వారిదని, రోగులకు ఆరాధ్య దైవం నర్సు అని ,వారు ఆదర్శ మూర్తులని వారిని ప్రజలందరూ గౌరవించాలని, నర్సు సమాజ సేవకురాలని,కరోనా,మహమ్మారి సమయంలో రోగి సంరక్షణను అందించడంలో నర్సుల పాత్ర వెలకట్టలేమని నర్సులు ఆరోగ్య సంరక్షణకు మూల స్తంభాలు, గుండెకాయ లాంటివారు. రోగి భద్రతను కాపాడుతారు, వారు అనేక కష్టాలను ఎదుర్కొని, రోజుకు 12 గంటలు పని చేస్తూ సమాజ సేవ చేయడం అభినందనీయం. వారు ఒత్తిడికి గురి అవుతూ విలువైన సమయాన్ని కేటాయించి రోగుల ప్రాణాలను కాపాడుతున్నారు.అని అందుకే వారు దైవంతో సమానం. అందుకే ప్రజలందరూ వారిని గౌరవించాలని ముఖ్యంగా ప్రభుత్వము నర్సులు చేస్తున్న విలువైన పాత్రను గుర్తించి, వారిని ప్రభుత్వమే గౌరవించి, వారికి గౌరవ ప్రదమైన జీతాలు అందించాలని, ప్రోత్సహించాలని బి.గోపాలం తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి సిద్ధి లింగయ్య, మల్లికార్జున్ ,పి ఈ టి లు నీలి రాఘవేందర్, ఎస్. రమేష్ కుమార్, మెడికల్ సిబ్బంది సుధాకర్, రఘు, 29 మంది నర్సులు పాల్గొన్నారు.

# కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై 20న జాతీయ సమ్మె :

### - బాల్ రామ్ సిఐటియు జిల్లా కార్యదర్శి పిలుపు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** సామాన్యులపై బారాలు మోపుతూ సంపన్నులకు వరాలు ప్రకటిస్తున్న బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వ విధానాలకు నిరసనగా మే 20న జాతీయ సమ్మె కార్మిక, కర్షక స్వతంత్ర సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె, గ్రామీణ బంధకు పిలుపునివ్వడం జరిగిందని సిఐటియు జిల్లా కార్యదర్శి బల్ రామ్ టి యు సి ఐ జిల్లా కార్యదర్శి నరసింహ తెలిపారు. సోమవారం రోజు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు ప్రసంగించారు. స్వాతంత్రం పూర్వం నుండి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలు సవరించి, కొన్నిటిని రద్దుచేసి యజమానులకు అనుకూలంగా తీసుకువస్తున్న నాలుగు కార్మిక కోడ్లను రద్దు చేయాలని ఈ సమ్మె జరగనున్నదని తెలిపారు .45వ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసుల మేరకు కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేయాలని అంగన్వాడి ,ఆశ ,మధ్యాహ్నం భోజన కార్మికులు క్షేత్ర సహాయకులు వివో ఏ ,ఆర్ పి లు తదితర స్కీమ్ వర్కర్లందర్నీ కార్మికులుగా గుర్తించాలని కార్మిక చట్టాలను వర్తింప చేయాలని అన్నారు. దేశ వ్యాప్తంగా ఉద్యోగ కార్మికులు ఈ సమ్మెలో పాల్గొన్నబోతున్నారని తెలిపారు. రైతు ఉద్యమానికి జడుసుకున్న కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకొని దొంగ చాటున మల్లి అవే విధానలో అవలంబిస్తుందని విమర్శించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బడ్జెట్లో 2 లక్షల కోట్ల రూపాయలు కేటాయించాలని రోజుకులు 600 రూపాయలకు పెంచి సంవత్సరంలో 200 పనీ దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రైతులకు గిట్టుబాటు ధర చట్టం తీసుకురావాలని కోరారు మే 20న జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో జరిగే నిరసన ప్రదర్శనలో రైతులు, కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు నరహరి , ఎస్సీ ఉప కులాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు వెంకటేష్, జాతీయ వికలాంగుల హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు కే కాశప్ప, టి యు సి ఐ జిల్లా నాయకులు నరసింహ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎం సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## రైతు చట్టాల పై అవగాహన సదస్సు : లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ అసిస్టెంట్ - ఎం.రఘు




**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జిల్లా సీనియర్ సివిల్ జడ్జి వి.రజని ఆదేశానుసారం... గోపాల్ పేట మండల కేంద్రం లోని న్యాయ విజ్ఞాన సదస్సు కి ముఖ్య అతిథిగా హాజరైన అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ - ఎం. రఘు మాట్లాడుతూ ఋ-తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని రాష్ట్రంలో ప్రవేశపెట్టబోతుంది, అందులో భాగంగా వనపర్తి జిల్లా గోపాల్ పేట మండల కేంద్రాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎన్నుకొని భూభారతి చట్టాన్ని ప్రారంభించారు, ఈ చట్టం ప్రకారం భూ రికార్డుల పరిశీలన కొనసాగిస్తున్నారు అదే విధంగా భూభారతి చట్టం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని ధరణిలో ఉన్న లోపాలను సరిచేస్తూ రికార్డులో తప్పులను సవరణ చేస్తూ వారసత్వంగా వచ్చిన భూములకు విచారణ చేసే ముందు నిర్ణీత కాలంలో 30 రోజులలో విచారణ పూర్తి చేసి పాసు పుస్తకం జారీ చేస్తారు. నిర్ణీత గడువు లోపల విచారణ పూర్తి చేయకపోతే ఆటో మెటిక్ గా మ్యుటేషన్ పూర్తి అవుతుంది, కొత్త భూభారతి పాస్ పుస్తకంలో భూమిపటం ముద్రించి రైతులకు అందజేస్తారు. అలాగే భూధార్ కార్డుతో పాటు ప్రత్యేక గుర్తింపు నెంబర్ ఇస్తారు చేస్తారు. వీటిపై ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే రెండంచెల ఆపిల్ వ్యవస్థను ఈ చట్ట ప్రకారం ఆర్డిఓ కి మరియు జిల్లా కలెక్టర్ కి అధికారం ఇచ్చారు. ఈ చట్ట ప్రకారం వ్యవసాయ భూములతో పాటు ఇంటి స్థలాలకు హక్కుల రికార్డు ను సరిచేసి ఇస్తారు. ఈ చట్టంలో సాదా బై నామలకు పరిష్కార మార్గాలు చూపిస్తుంది. అలాగే సెక్షన్ 15(8) రూల్ 16- ప్రకారం రైతులు ఉచిత న్యాయ సాయం కోసం 15100 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ఉచిత న్యాయం పొందవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా గోపాల్ పేట రెవిన్యూ తహసీల్దార్ పాండు నాయక్ గారు ఎం.ఆర్.ఐ యాదయ్య, శేషయ్య, శ్రీదేవి, రెవెన్యూ సిబ్బంది మరియు మండల ప్రజలు పాల్గొన్నారు.

## ఇసుక అనుమతులు రద్దు చేయాలని ఫిర్యాదు



**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** అడ్డాకుల మండల పరిధిలోని కన్మనూరు శివారులోని పెద్ద వాగులో అనుమతుల పేరుతో అధికంగా తరలిస్తున్న ఇసుక అనుమతులు నిలుపుదల చేయాలని కోరుతూ ఆర్టీఐ యాక్టివిటీస్ ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు మంగరాయి వెంకటేష్ సోమవారం మహబూబ్ నగర్ లో ప్రజా వాణి లో జాయింట్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.

## మృతుని కుటుంబానికి అండగా ఉంటాం. మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మృతుని కుటుంబానికి అండగా ఉంటామని మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ తెలిపారు. కల్వకుర్తి పట్టణంలో బలరాం నగర్ కాలనీకి చెందిన కలకొండ రాంచంద్రయ్య అనారోగ్యం తో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ సోమవారం మృతుడి నివాసానికి చేరుకొని పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు, అనంతరం కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు, ఐదువేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు, కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆనంద్ కుమార్ భరోసా ఇచ్చారు, ఆయన వెంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మబ్బు రామరాజు, రగడం పల్లి శ్రీను, ఎమ్మార్పీఎస్ నాయకులు ముప్పిడి కృష్ణ, కుటుంబ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

## పేద కుటుంబాలకు అండగా డీఎన్ఆర్



**ఊర్కొండ, మేజర్‌న్యూస్:** పేద కుటుంబాలకు అండగా మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి (డీఎన్ఆర్) కృషి అనిర్వచనీయమైనదని కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు సయ్యద్ హైమద్ అన్నారు. మండలంలోని జగబోయిన్ పల్లి గ్రామానికి చెందిన మొక్తాల మౌనిక అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి (డీ ఎన్ ఆర్) మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ద్వారా రూ.5000/- అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలు ఆపద అంటే ఆదుకోవడానికి ముందుకువచ్చి సహాయం అందిస్తున్నారని అన్నారు. ఆయన చేస్తున్న సామాజిక స్పృహకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి నాయకులు భవిష్యత్ తరాలకు చాలా అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలుగొండ సుధాకర్ రెడ్డి నాయకులు శ్యామ్ గౌడ్, మొక్తాల యాదయ్య, జంగయ్య గౌడ్, కృష్ణయ్య, గడ్డం శంకర్, మస్కురి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన నర్సింగ్ విద్యార్థుల కు తక్షణ సహాయం చెయ్యండి
## సామజిక విప్లవ కారుడు ప్రేమ్ కుమార్



**గద్వాల మేజర్ న్యూస్:** గత నెల 29 తేదిన జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించిన నర్సింగ్ విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాలని సామజిక విప్లవ కారుడు ప్రేమ్ కుమార్ అన్నారు. కలెక్టర్ ఫండ్ నుండీ తక్షణ సహాయం అందించాలని, ప్రమాదంలో గాయపడి హాస్పిటల్ చికిత్స పొందుతున్న విద్యార్థినికి ఆర్థికంగా చేయూత అందించాలని ఆయన గద్వాల్ జిల్లా కలెక్టర్ కోరారు. చనిపోయినా విద్యార్థినుల కుటుంబాలు ఆర్థికంగా చాల దీనమైన స్థితిలో ఉన్నాయని. వారి జీవనం గడపడం కష్టం గా ఉందని. బిడ్డల్ని కోల్పోయిన భాదలో తీవ్ర నిరాశ, నిస్పృహలతో జీవిస్తున్నారని. ఇది అర్దం చేసుకొని కలెక్టరు అత్వసర నిది నిండి తక్షణ సహాయం మరణించిన ఇద్దరు కుటుంబాలకు. గాయపడి హాస్పిటల్ చికిత్స పొందుతున్న విద్యార్థినికి ఆర్థిక సహాయం అందించాలని సామజిక విప్లవ కారుడు ప్రేమ్ కుమార్ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు.

## కొల్లంపల్లి దర్గాను సందర్శించిన రాజ్ కుమార్ రెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కొల్లంపల్లి గ్రామంలోని హజ్రత్ ఖతాల్ హుస్సేని దర్గాను సోమవారం భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులతో కలిసి సందర్శించి దర్శించుకున్నారు. దర్గా మత పెద్దలు రాజ్ కుమార్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికి శాలువతో సన్మానించారు. దర్గా అభివృద్ధిలో ధనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని హామీ ఇచ్చారు తదనంతరం అదే గ్రామంలోని దారూల్ ఉలూమ్ అశ్రఫియా ఉర్దూ పాఠశాలను సందర్శించి అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన : ఎస్ఐ శంషుద్దీన్



**చారకొండ, మేజర్ న్యూస్ :** సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ శంషుద్దీన్ అన్నారు. మండల కేంద్రంలో సైబర్ నేరాలు, కమ్యూనిటీ పోలిసింగ్ పై సోమవారం ఎస్ఐ శంషుద్దీన్ ఆధ్వర్యంలో గ్రామస్థులకు అవగాహన కల్పించారు ఈసందర్భంగా ఎస్ఐ శంషుద్దీన్ మాట్లాడుతూ గ్రామాల్లో రోజురోజుకు సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని వాటిపై ప్రజలు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు పాటించాలని అన్నారు. అపరిచిత వ్యక్తులతో సోషల్ మీడియాలో స్నేహం చేయరాదని, ఫోన్ చేసి వ్యక్తిగత వివరాలు అడిగితే చెప్పకూడదని అన్నారు. ఆన్‌లైన్‌లో మొబైల్‌యాప్ ద్వారా ఎలాంటి లోన్స్ తీసుకోకూడదని అన్నారు. బహుమతులు గెలుచుకొన్నారని వచ్చే మిసేజ్ లకు స్పందించొద్దన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ అంజయ్య, కానిస్టేబుళ్లు శేఖర్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## కొవ్వొత్తులతో నివాళులు.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** తిరుమలాపూర్,నర్సంపల్లి తాండలో,ఆపరేషన్ సింధూర్ లో వీర మరణం పొందిన జవాన్ మురళి నాయక్ జమ్ము కాశ్మీర్ సరిహద్దుల్లో శత్రువు మూకాలతో పోరాడి వీర మరణం పొందిన సందర్భంగా,లంబాడీల ఐక్యవేదిక మండల నాయకులు వీరేష్ నాయక్ ఆధ్వర్యంలో యువకులు కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు.

## విద్యుత్ షాక్ తో మరణించిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి. - మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** పట్టణంలో ఆదివారం విద్యుత్ షాక్ కు గురై మరణించిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలనీ మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కొడగల్ యాదయ్య డిమాండ్ చేశారు. సోమవారం ప్రభుత్వ ఆసుపత్రి మార్చిలో ఉన్న గుమ్మకొండ ఆంజనేయులు, బండమీదిపల్లి మౌని కుమార్ ల మృతదేహాలకు ఆయన నివాళ్ళు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు .చనిపోయిన ఇద్దరు కూడా యువకులు కాబట్టి వారిని ప్రభుత్వం ఆదుకోవాలని ఒక్కొక్క కుటుంబానికి 20 లక్షల చొప్పున పరిహారం అందించాలని, వారి ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కేటాయించి, ఇందిరమ్మ ఇండ్లలో స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో చర్లపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ ,వార్డ్ మెంబర్ చెన్నయ్య ,బూరుగుపల్లి శేఖర్,లీడర్ శీను తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ శిక్షణ తరగతుల సమయాన్ని తగ్గించాలి
## - పీఆర్టీయూ రాష్ట్ర కార్యదర్శి అమరేంద్ర సాగర్



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** తెలంగాణ వ్యాప్తంగా మంగళవారం ప్రారంభమయ్యే ఉపాధ్యాయ శిక్షణ తరగతుల సమయాన్ని మార్పు చేయాలని పీఆర్టీయూ టీఎస్ స్టేట్ సెక్రటరీ అమరేంద్ర సాగర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రస్తుతం ఉష్ణోగ్రతల వేడి చాలా గణనీయంగా ఉండడం వలన, ఉష్ణోగ్రత 45 డిగ్రీలు దాటుతున్న ప్రస్తుత సందర్భంలో శిక్షణ సమయాన్ని ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించే విధంగా మార్పులు చేయాలని తెలంగాణ విద్యాశాఖ ను డిమాండ్ చేశారు. మండల స్థాయిలో నిర్వహించే ఉపాధ్యాయుల శిక్షణ కేంద్రంలో సరైన మౌలిక వసతులు కూలర్స్ మంచినీటి సౌకర్యాలు కల్పించాలని, ఆరు నెలల లోపు పదవి విరమణ పొందే ఉపాధ్యాయులను శిక్షణ తరగతుల నుండి మినహాయించాలని రాష్ట్ర విద్యాశాఖ అధికారుల కు విజ్ఞప్తి చేశారు.

## పూర్తయిన రహదారి సర్వే.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** రాజాపూర్,మల్లేపల్లి మీదుగా రంగారెడ్డి గూడా రోడ్ సర్వే నిర్వహించారు.డబుల్ రోడ్డు సర్వే పూర్తి అయ్యింది.త్వరలో రోడ్డు పనులు ప్రారంభం అవుతుందని రోడ్డు రవాణా రహదారుల శాఖ అధికారులు తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి జైలు శిక్ష. ఎస్సై మాధవరెడ్డి.

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికీ జైలు శిక్ష విధించడం జరిగిందని ఎస్సై మాధవరెడ్డి సోమవారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు వంగూరు మండలం ఉల్లంపల్లి గ్రామానికి చెందిన బైకడి నాగార్జున, అదేవిధంగా కల్వకుర్తి మున్సిపాలిటీలోని తిమ్మరాసి పల్లి గ్రామానికి చెందిన బోడ నరేందర్ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడం జరిగిందని ఎస్సై వెల్లడించారు, ఇరువురిని కల్వకుర్తి న్యాయమూర్తి కావ్య ముందు హాజరుపరచగా ఇద్దరికీ నాలుగు రోజుల జైలు శిక్షతోపాటు ఒక్కొక్కరికి వంద రూపాయల చొప్పున జరిమానా విధించినట్లు ఎస్సై పేర్కొన్నారు, మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై మాధవరెడ్డి హెచ్చరించారు.

## పదోన్నతి ఉత్సాహంతో పాటు మరింత బాధ్యత పెంచుతుంది: జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న 1990 బ్యాచ్ కి చెందిన %దీ%. సురేష్ ఏ ఎస్ ఐ గా పదోన్నతి పొందారు. సోమవారం ఉదయం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ని,నారాయణపేట ఎస్పీ ప్రధాన కార్యాలయంలో పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.అదేవిధంగా ఎస్ పీ యోగేష్ గౌతమ్ ఐ పీ ఎస్ ప్రమోషన్ పొందిన హెడ్ కానిస్టేబుల్ సురేష్ కి ఏ ఎస్ ఐ వన్ స్టార్ లను అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ఉద్యోగ జీవితంలో పదోన్నతి ఎంతో ఉత్సాహానిస్తుందని, దాంతోపాటు బాధ్యతను కూడా పెంచుతుందని తెలిపారు. విధి నిర్వహణలో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ,ప్రజలకు మంచి సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఎండి రియాజ్ హూల్ హక్ పాల్గొన్నారు.

## రైతులకు న్యాయం చేయండి : అదనపు కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** వరి పండించిన రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా న్యాయం చేయాలని నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సూచించారు.సోమవారం నారాయణపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ప్రభుత్వ కనీస మద్దతు ధర వద్ల కొనుగలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సందర్శించారు. నాణ్యతా పరిమాణాలు పరిశీలించి రైతుల సమస్య లను అడిగి తెలుసుకొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదాశివ రెడ్డి,, జిల్లా మార్కెటింగ్ అధికారి, కార్యదర్శి సిబ్బంది పాల్గొన్నారు.

## చేతి పంపు బోరుకు మరమ్మతులు నిర్వహించండి



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని ఉలిగేపల్లి గ్రామంలో చేతి పంపు బోరు గత కొంత కాలంగా మరమ్మత్తులు గురైందని, కానీ అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడడం లేదని గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో ప్రజలకు, మూగజీవు లకు దాహం తీర్చే చేతి పంపు ద్వారా నీటి సదుపాయం లేక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని స్థానిక ప్రజలు వాపోయారు. అధికారులు త్వరగా స్పందించి చేతి పంపు బోరు మరమ్మతులు నిర్వహించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## చేపల వ్యర్థంతో... దారెంట దుర్గంధం



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని యన్మన్ గండ్ల గేటు సమీపంలో, మండల కేంద్రాన్ని జిల్లా కేంద్రాన్ని కలిపే ప్రధాన రహదారిపై ఎవ్వరో గుర్తు తెలియని వ్యక్తులు చేపల వ్యర్ధాలను పారబోశారు,రహదారిపై ప్రయాణించేవారు ఈ దుర్వాసన భరించలేక ఇబ్బందులు పడ్డారు.

## మహిత హాస్పిటల్ లో ఘనంగా నర్సుల దినోత్సవం




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని గాంధీనగర్ మహిత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో సోమవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కన్సల్టెంట్ డాక్టర్ యశోద హాజరై నర్సులతో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు, నర్సులు చేస్తున్న సేవలను డాక్టర్ యశోద కొనియాడారు, ఈ కార్యక్రమంలో నర్సులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఆధునిక పద్ధతులపై రైతులు దృష్టి సాదించాలి

## - ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి చిన్నారెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** ఆధునిక పద్ధతులతో వ్యవసాయం సాగు చేస్తే రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని దానిని అవలంబించాలని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి చిన్నారెడ్డి అన్నారు సోమవారం మండల పరిధిలో మున్ననూరుగ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ ఇజ్రాయిల్ దేశంలో నీటిని ఆదా చేసే వ్యవసాయ పద్ధతులను ఆయిల్ ఫామ్‌సాగు దిగుబడి పై దృష్టి సాధించాలని రైతులకు సూచించారు జిల్లా వ్యవసాయ అధికారి గోవింద నాయక్ మాట్లాడుతూ రైతులు పంట (క్రాఫ్) బుకింగ్ తప్పకుండా నమోదు చేసుకోవాలని తెలిపారు కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ పుష్పవతి యూరియాను సరైన మోతాదులో వాడాలని సూచించారు డాక్టర్ ఈ సత్యనారాయణ మాట్లాడుతూ మట్టి పరీక్షలు వాటి ఉపయోగా లు గురించి తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కరుణశ్రీ సింగిల్ విండో చైర్మన్ లోని రఘు యాదవ్ ఏఈఓ విద్యార్థులు పాల్గొన్నారు.

# పీపీసీలను ఆకస్మిక తనిఖీ చేసిన డిసిఎస్ఓ



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పీపీసీ(వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను) సోమవారం డిసిఎస్ఓ (జిల్లా పౌర సరఫరాల అధికారి)జి.శ్రీనివాస్ ఆకస్మికంగా మండల తహసిల్దార్ శ్రీనివాస్ తో కలిసి,మండల పరిధిలోని కొల్లూర్, గురుకుంట, చౌడూర్, లింగంపల్లి, నవాబుపేట్ గ్రామాలలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాలలో తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ఇప్పటి వరకు ఎన్ని క్వింటాలు వరి ధాన్యం కొనుగోలు చేశారని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.రైతులకు గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూడాలని, కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యాన్ని వెంటనే లారీలలో లిఫ్ట్ చేసి పంపించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని,వరి ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం చేయకూడదని, సోమవారం 33వేల గన్నీ బ్యాగులు మండలానికి వస్తున్నాయని, నవాబుపేటకు 11వేలు, గురుకుంటకు 11వేలు, చౌదూరుకు 11వేల గన్నీ బ్యాగులను తక్షణమే పంపించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం జీవరత్నం,సిసి రమాదేవి,ఏఈఓ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలి

## - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్




**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలలలో ఉత్తమ మార్కులను సాధించిన విద్యార్థులను సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ శాలువాతో ఘనంగా సన్మానించి అభినందిం చారు. ఎస్పీ మాట్లాడుతూ పిల్లలు చిన్న వయసు నుంచే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని అందు కోసం తమ శాయశక్తుల కృషి చేయాలని సూచించారు. అందుకు తల్లిదండ్రుల ప్రోత్సాహం చాలా అవసరమని తెలిపారు. పిల్లలు సంస్కారాని పెంపొందించుకుని జీవితంలో చక్కటి స్థానంలో స్థిరపడాలని ఆయన కోరారు. అనంతరం ఇంటర్మీడియట్, పదవ తరగతిలో అత్యధిక మార్కులు పొందిన సాయి శరణ్య, శ్రీ చరణ్,భార్గవి,అమూల్యశ్రీ, లను ఎస్పీ శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు,మారోజు తిరుపతయ్య, యాదగిరి, గౌరవాధ్యక్షులు, బైరోజు చంద్ర శేఖర్, సూర్యనారాయణ,మాజీ కౌన్సిలర్, బ్రహ్మచారి, డా.బి.శ్యాం సుందర్,అరవింద్,ప్రకాష్, రామ్మోహన్, శ్రీనివాసాచారి, శ్రీశైలం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులను సందర్శించిన ఆర్డీవో



**గోపాలపేట మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడు తున్న భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద గోపాలపేట మండలాన్ని ఎంపిక చేశారు అందులో భాగంగా సోమవారం మండల పరిధిలోని బుద్ధారం గోపాల్పేట రెవెన్యూ సదస్సులను వనపర్తి ఆర్డీఓ సుబ్రహ్మణ్యం సందర్శించి పరిశీలించారు దరఖాస్తులు ఎన్ని వచ్చాయి వాటిని త్వరగా పరిష్కరించాలని సూచించారు బుద్ధారం లో 55 గోపాలపేట లో 38 దరఖాస్తులు వచ్చినట్లు తాసిల్దార్ పాండు తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ తిలక్ రెడ్డి ఆర్ ఐ యాదయ్య రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
జడ్చర్ల రూరల్, హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ, అలంపూర్
నారాయణపేట జిల్లా : ఊట్కూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757